## క్లుప్తంగా

### పరామర్శ



వెంకటరావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కడుబండి, తదితరులు

**వేపాడ:** పెదకృష్ణరాజపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ముమ్మలూరి వెంకటరావు ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. ఆయన్ని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. పరామర్శించిన వారిలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ముమ్మలూరి జగన్నాథం, ద్వారపూడి గంగునాయుడు, తదితరులు ఉన్నారు.

### ఆర్థిక సహాయం



మృతుడి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు, సర్పంచ్ ఈశ్వరరావు

**మెరకముడిదాం:** పులిగుమ్మి గ్రామానికి చెందిన తలచుట్ల నారాయణరావు ఇటీవల మృతి చెందారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆదివారం రూ.51 వేల ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక సర్పంచ్ ఈశ్వరరావు పాల్గొన్నారు.

### బస్ షెల్టర్ ప్రారంభం



బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ సూర్యారావు

**జామి:** విజినిగిరి గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ నిర్మించిన బస్ షెల్టర్‌ను స్థానిక సర్పంచ్ కిలారి సూర్యారావు,వైస్ సర్పంచ్ ఎం.వెంకటసత్యనారాయణ ఆదివారం ప్రారంభించారు. హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుడు కొవ్వాడ చంద్రశేఖర్, కొవ్వాడ సన్యాసినాయుడు, వెంపడాపు సూర్యారావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.1.30 లక్షలతో ఈ బస్ షెల్టర్ నిర్మించారు. దాతలను గ్రామస్తులు సత్కరించారు. హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

### రక్తదానశిబిరం



రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న వందేభారత్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ వినోద్‌బాలు

**కొత్తవలస:** మంగళపాలెం గ్రామంలోయూత్ ఆధ్వర్యంలో ఆదివారం 10 వ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో 30 మంది యువకుల నుంచి వందేభారత్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తం సేకరించారు. వందేభా రత్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ వినోద్ బాలు మా ట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారంతా రక్తదా నం చేసేందుకు ముందుకు రావాలని కోరా రు. గ్రామ యువత మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తం కావాల్సిన వారు 95810 8 8477 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

### కొట్లాటలో ఒకరికి తీవ్ర గాయాలు

**జామి:** కొట్లాటలో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలియజేసిన వివరాల ప్రకారం.. జామి గ్రామానికి చెందిన రంభ ఎర్నివెంకటరమణ తన పొలంలో పెసర చేను తీస్తుండగా.. పక్క పొలంలో పనిచేసుకుంటున్న కర్రి కృష్ణకు మధ్య వివాదం చెలరేగింది. దీంతో కృష్ణ రాయితో వెంకటరమణపై దాడి చేశాడు. దీంతో తీవ్రంగా గాయపడిన వెంకటరమణను 108 వాహనంలో విజయనగరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరబాబు తెలిపారు.

### నియామకం..

**లక్కవరపుకోట:** విశాఖపట్నానికి చెందిన రాచకొండ నరసింహశర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్‌గా మండలంలోని కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ రచయిత డాక్టర్ కిలారి గౌరినాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాచకొండ నరసింహశర్మ చేతుల మీదుగా ఆదివారం ఉత్తర్వులు అందుకున్నట్లు గౌరినాయుడు తెలిపారు. ఈ మేరకు గౌరినాయుడును పలువురు అభినందించారు.

### ఆన్‌లైన్‌లో గ్రూప్-2 మోడల్ టెస్ట్

**బొండపల్లి:** ఈ నెల 25న జరగనున్న గ్రూప్-2 పరీక్షలకు సమాయత్తమవుతున్న అభ్యర్థుల కోసం ఆన్‌లైన్‌లో మోడల్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఆర్‌ఎస్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కరణం రమాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మోడల్ పేపర్లు కూడా ఆన్‌లైన్‌లో ఉంచామని పేర్కొన్నారు. గూగుల్ ప్లే స్టోర్లోకి వెళ్లి ఆర్‌ఎస్ ఇన్‌స్టిట్యూట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, మోడల్ పరీక్షకు సిద్ధం కావాలన్నారు. పూర్తి వివరాల కోసం 94916 01342, 83743 15777 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# అభివృద్ధి పథంలో కోటగండ్రేడు

- కోటగండ్రేడు సచివాలయం పరిధిలో రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు
- సంక్షేమ, ఇతర పథకాలకు ఖర్చు చేసిన మొత్తం రూ.16.88 కోట్లు



కోటగండ్రేడు సచివాలయ భవనం

**గుర్ల:** మండలంలోని కోటగండ్రేడు సచివాలయం పరిధి గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కోటగండ్రేడు పంచాయతీలోని కోటగండ్రేడు,పెద్దమజ్జిపేట, కలవచర్ల పంచాయతీని కలిపి కలిపి కోటగండ్రేడు సచివాలయంగా ఏర్పాటు చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న సంస్కరణలలో భాగంగా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి. అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇంటి వద్దనే అందుతున్నాయి. గత ప్రభుత్వం కంటే మెరుగ్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సచివాలయం పరి ధిలో సుమారుగా రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. కోటగండ్రేడు సచివాలయ పరిధిలో రూ.81లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించారు.రూ.40 లక్షలతో గ్రామ సచివాల య భవనం, రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం భవనం, రూ.20.80 లక్షలతో విలేజ్ హెల్త్ వెల్‌నెస్ కేంద్రానికి భవనం నిర్మించారు. జగనన్న లేఅవుట్ ఏర్పాటు చేసి 30 మందికి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు అందజేసి, ఇళ్లు మంజూరు చేసింది. అలాగే సొంత స్థలాలు ఉన్న 84 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేశారు. జగనన్న లేఅవుట్‌తో పాటు సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాల కోసం రూ.2.05 కోట్లను బిల్లుల రూపంలో కేటాయించింది. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా కోటగండ్రేడు, కలవచర్ల ప్రాథమిక పాఠశాలలను రూ.29 లక్షలతో అభివృద్ధి చేశారు. కలవచర్ల హైస్కూల్‌లో రూ.62 లక్షలతో నాడు-నేడు పనులు చేపడుతున్నారు. కోటగండ్రేడులో రూ.83లక్షలు, కలవచర్లలో రూ.37.37 లక్షలు, పెద్దమజ్జిపేటలో రూ.15.32లక్షలతో ఇంటింట తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు గ్రామంలోనే ప్రభుత్వ సేవలు అందుతుండగా, వలంటీర్ల ద్వారా పింఛన్లు, పథకాలు ఇంటివద్దకే అందుతున్నాయి.

**కోటగండ్రేడు సచివాలయ పరిధిలో ప్రజలకు పథకాల ద్వారా చేకూరిన లబ్ధి వివరాలు**

| పథకం | లబ్ధిదారులు | నగదు |
|---|---|---|
| అమ్మ ఒడి | 342 | రూ.1,55,42,000 |
| జగన్న విద్యా దీవెన | 216 | రూ. 68,22,640 |
| జగనన్న వసతి దీవెన | 168 | రూ. 24,92,305 |
| రైతు భరోసా | 326 | రూ.1,73,42,500 |
| వైఎస్సార్ చేయూత | 292 | రూ. 1,31,25,000 |
| వైఎస్సార్ ఆసరా | 606 | రూ.1,02,01,476 |
| డ్వాక్రా సున్నా వడ్డీ | 680 | రూ.14,59,296 |
| హౌసింగ్ | 114 | రూ.2,05,20,000 |
| వాహన మిత్ర | 40 | రూ.13,90,000 |
| జగనన్న చేదోడు | 20 | రూ.5,90,000 |
| జగనన్న తోడు | 25 | రూ.2,50,000 |
| వైఎస్సార్‌బీమా | 8 | రూ.7,00,000 |
| ఈబీసీ నేస్తం | 9 | రూ.2,40,000 |
| వైఎస్సార్ కల్యాణమస్తు | 8 | రూ.4,00,000 |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 59 | రూ.54,48,000 |
| సామాజిక పింఛన్‌లు | 621 | రూ.7,23,51,500 |



కోటగండ్రేడు ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడులో భాగంగా ఏర్పాటు చేసిన బెంచీలు, ఇతర సదుపాయాలు



కోటగండ్రేడులో ఏర్పాటు చేసిన ఇంటింట కుళాయిలు




కోటగండ్రేడులోని రైతు భరోసా కేంద్రం



కోటగండ్రేడులోని గోవిందమ్మ కాలనీలో వేసిన సీసీ రోడ్డు



కోటగండ్రేడులోని మొండి వీధిలో నిర్మించిన సీసీ రోడ్డు

### ఆర్థికాభివృద్ధికి ఊతం



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మా కుటుంబ ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చాయి. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకాలు వస్తున్నాయి. సచివాలయంలో అన్ని ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ఊరిలోనే వైద్యసేవలు అందిస్తున్నారు.

– ముద్దాడ గౌరి , కోటగండ్రేడు

### ఇంటికి వచ్చి పింఛన్ అందజేస్తున్నారు



ప్రతీ నెల ఒకటో తేదీన గ్రామ వలంటీర్ ఇంటికి వచ్చి పింఛన్ నగదు అందజేస్తున్నారు. నడవలేక పోయిన స్థితిలో ఉన్నాను. పింఛన్ నగదు కోసం అధికారులు, పంచాయతీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా ఇంటి వద్దకే పింఛన్ డబ్బులు పంపిస్తున్న సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం.

– తురంగి ఆదినారాయణ, కోటగండ్రేడు

### అభివృద్ధి , సంక్షేమానికి సమప్రాధాన్యం



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం ఇస్తోంది. ఈ ప్రభుత్వం వచ్చాక గ్రామంలో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణంతో పాటు సచివాలయం, రైతు భరోసా కేంద్రాలకు భవనాలను నిర్మించారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక కోటగండ్రేడు పంచాయతీలో ప్రజలకు రూ.10 కోట్లు సంక్షేమ పథకాల రూపంలో అందింది. రూ.4 కోట్లతో అభివృద్ధి చేశాం. జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే గ్రామాలు మరింత అభివృద్ధి సాధిస్తాయి.

– ముద్దాడ ప్రసన్న కుమారి, సర్పంచ్, కోటగండ్రేడు పంచాయతీ.




కోటగండ్రేడులోని వైఎస్సార్ విలేజ్ క్లినిక్



కోటగండ్రేడు జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లు

# ఎమ్మెల్యే కడుబండిపై ఆరోపణలు తగదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, తదితరులు

- ఎవరు అవినీతి పరులో ప్రజలకు తెలుసు
- టీడీపీ మాజీ ఎమ్మెల్యే లలితకుమారి అవినీతిపై చర్చించేందుకు తాము సిద్ధం
- విలేకరుల సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

**శృంగవరపుకోట:** మచ్చలేని మనిషి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపై రాజకీయం కోసం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అవినీ తి ఆరోపణలు చేయడం తగదని డీసీసీబీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు వేచలపు వెంకట చినరామునాయుడు అన్నారు. ఎస్.కోటలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరకలేని తెల్ల కాగితం వంటి ఎమ్మెల్యే కడుబండిపై శంఖారావం సభలో నారా లోకేష్, లలితకుమారి వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. శంఖారావం సభ ఆంతర్యం ఏమిటో టీడీపీ నాయకులు, కార్యకర్తలకే తెలియక విస్తుపోయారన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు గొర్లె రవికుమార్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఎమ్మెల్యే కడుబండిపై ఆరోపణలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఎద్దేవా చేశారు. లలితకుమారి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సబ్ స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్, అంగన్‌వాడీ పోస్టులు అమ్ముకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ కొత్తవలస మండల అధ్యక్షుడు వబ్బిన నాయుడు మాట్లాడుతూ కొత్తవలస మండలం బలిఘట్టంవద్ద ఎమ్మెల్యే కడుబండి ఇల్లు నిర్మించుకున్న స్థలం 1982 రికార్డుల ప్రకారం బోదల వారి కుటుంబానికి చెందినదని , వారు ఆస్థలాన్ని ఆయనకు గిఫ్ట్‌గా రాసిచ్చారని చెప్పారు. ఎమ్మెల్యే ఇంటి నిర్మాణంపై టీడీపీ నాయకుల అవాకులు, చెవాకులు పేలడం తగదన్నారు. కోళ్ల లలితకుమారి ఎమ్మెల్యేగా ఉన్నసమయంలో కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిన సంగతి ప్రజలందరికీ తెలుసని అన్నారు. బలిఘట్టం రాయల్ సిటీలో రెండువేల గజాల పైచిలుకు స్థలాన్ని కొట్టేసి బినామీపేర్లతో పెట్టారని, గనిశెట్టివానిపాలెంలో గ్యాస్ గొడౌన్ స్థలం ఆక్రమించి కోట్లు కొట్టేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు 2014–19 వరకు మీరు చేసిన అవినీతిపై నియోజకవర్గంలో ఎక్కడైనా చర్చకు తాము సిద్ధమని, టీడీపీ నాయకులు సిద్ధమా అని సవాల్ విసిరారు. వైఎస్సార్‌సీపీ జామి మండల అధ్యక్షుడు గొర్ల రవికుమార్, రాష్ట్ర ఫోక్ అకాడమి డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరావు, కొత్తవలస మండల జేసీఎస్ ఇన్‌చార్జి బి.వెంకటరావు ఎస్.శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

### మార్చి 6 నుంచి శివరాత్రి ఉత్సవాలు

**చీపురుపల్లి:** మండలంలోని కర్లాం గ్రామంలో మార్చి 6, 7, 8 తేదీల్లో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వ హించనున్నట్లు సర్పంచ్ బాణాన భాగ్యలక్ష్మి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏటా గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా లింగోద్భవం, దశవిధ హారతులు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చీపురుపల్లి:** ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా మండలంలోని గత్సలవలస, పి.కె.పాలవలస విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ పూడి శ్రీహరి ఆదివారం ఓ ప్రకటన లో తెలిపారు. గత్సలవలస, పి.కె.పాలవలస విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

### 21న 'వలంటీర్లకు వందనం'

**దత్తిరాజేరు:** మండల స్థాయి 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 21న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సూర్యకుమారి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అతిథిగా హాజరై వలంటీర్లను సన్మానిస్తారని పేర్కొన్నారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

## నేటి కార్యక్రమాలు

**నెట్‌లు, టార్చిలైట్లు,రెయిన్ కోట్లు పంపిణీ**

**చీపురుపల్లి:** నియోజకవర్గంలోని చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల్లో ఉన్న 400 మంది గొర్రెల పెంపకందా రులకు స్థానిక మండ ల పరిషత్ కార్యాలయంలో సోమవారం నెట్‌లు, టార్చిలైట్లు, రెయిన్ కోట్లు పంపిణీ చేయనున్నట్లు పశుసంవర్థకశాఖ వైద్యుడు జయకాంత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ని ర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అతిథులుగా హాజరు కానున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఉన్న గొర్రెల పెంపకందారులకు జిల్లా పరిషత్ నిధుల నుంచి నెట్‌లు, టార్చిలైట్లు,రెయిన్ కోట్లు సమకూర్చినట్లు తెలిపారు.

**రేగలో గ్రామసందర్శన**

**లక్కవరపుకోట:** మండలంలోని రేగ గ్రామంలో సోమవారం ఉదయం 10 గంటలకు 'గ్రామ సందర్శ న' కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి స్థానిక, మండల సర్పంచ్‌లు, ఎంపీ టీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలని కోరారు.

**అంబటివలసలో దంత వైద్యశిబిరం**

**బొండపల్లి:** అనిల్ నీరుకొండ దంతవైద్యశాల ఆధ్వర్యంలో మండలంలోని అంబటివలస గ్రామంలో సోమవారం ఉదయం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ సిరిపురం కసవయ్య, ఎంపీటీసీ సభ్యుడు తాళ్లపూడి అప్పలనాయుడు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 3 గంటలకు వరకు శిబిరంలో డెంటిస్టులు సేవలందిస్తారని, శిబిరాన్ని ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**వలంటీర్లకు వందనం**

**మెరకముడిదాం:** మండల స్థాయి వలంటీర్లకు వందనం కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ట్లు ఎంపీడీఓ ఎం.పావని ఆదివా రం ఓ ప్రకటనలో తెలిపారు. మండలానికి చెందిన వలంటీర్లను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సన్మానించనున్నట్లు పేర్కొన్నా రు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

**ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం**

**లక్కవరపుకోట:** మండలంలోని రేగ గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల నూతన భవనాలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించనున్నారని పీఆర్ జేఈ వీరలక్ష్మి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు రూ.75లక్షలతో ఈ భవనాలను నిర్మించినట్లు పేర్కొన్నారు. భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతి నిధులు, సచివాలయ ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

### ఎయిడ్స్ రోగులపై వివక్ష చూపించొద్దు



కె.కృష్ణాపురంలో అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

**గజపతినగరం రూరల్/దత్తిరాజేరు:** ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులపై వివక్ష తగదని విజయనగరం కళాజాత బృందం సభ్యులు సూచించారు. ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు గజపతినగరం మండలంలోని మధుపాడ, దత్తిరాజేరు మండలంలోని కె.కృష్ణాపురం కళాజాత బృందాలు ఆదివారం అవగాహన కల్పించాయి. హెచ్ఐవీ వ్యాధి ఎలా సంక్రమిస్తుంది, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి సోకిన వారితో ఎలా మెలగాలో వివరించారు. మధుపాడ సర్పంచ్ కడుబట్ల పైడపునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాల 1988-1990 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

**శృంగవరపుకోట:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1988–1990 బ్యాచ్‌కు చెందిన ఇంటర్మీడియట్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలంలోని శిరికి రిసార్ట్స్ లో ఆదివారం నిర్వహించారు. వివిధ రంగాల్లో స్థిరపడిన వారంతా మూడు దశాబ్దాల తర్వాత కలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరవేసుకున్నారు. గురువులను సన్మానించారు. అధ్యాపకులు కన్నాజీరావు, రామారావు, తిరుపతిరావు,శ్రీరాములు, రాజేంద్రప్రసాద్ ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేస్తున్న హెడ్ కానిస్టేబుల్ పాపారావు తదితరులు

**లక్కవపుకోట:** మండలంలోని శ్రీచైతన్య ఇంగ్లిష్ మిడియం పాఠశాలలో విక్టరీ షూటోకాన్ కరాటే అసోసియేషన్ సీనియర్ శిక్షకుడు రాజు మాస్టారు ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు ఆదివారం నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 47 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 39 మంది ఎల్లో బెల్ట్, నలుగురు ఆరెంజ్ బెల్టు, ఇద్దరు గ్రీన్ బెల్టుకు ఎంపికయ్యారు. విద్యార్థులకు హెడ్ కానిస్టేబుల్ పాపారావు, చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ సంగం హారిక సర్టిఫికెట్‌లు అందజేశారు.